క్లుప్తంగా

టై, బెల్టులు పంపిణీ



విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేస్తున్న పోచం స్వామిసుజాత

మోత్కూరు : పట్టణంలోని అంగడిబజార్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మోత్కూరుకు చెందిన కవయిత్రి పోచం సుజాత భర్త స్వామి జన్మదినోత్సవం సందర్భంగా టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బోళ్ల హన్మంతు, ఉపాధ్యాయులు అరుణాదేవి, సౌజన్య, మల్లేషం, లలిత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుష్మాస్వరాజ్‌కు నివాళి



సుష్మాస్వరాజ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం సుష్మాస్వరాజ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్ల నర్సింగ్‌రావు, శ్యాంసుందర్‌రెడ్డి, సుర్వి శ్రీనివాస్, పట్నం శ్రీనివాస్, యాదగిరి, రత్నపురం శ్రీశైలం, రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం



సభా వేదికను ప్రారంభిస్తున్న డీఈఓ

బొమ్మలరామారం : పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం అభినందనీయమని డీఈఓ సత్యనారాయణ అన్నారు. మండలంలోని మర్యాల జెడ్పీ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు ధరావత్ జగన్ నాయక్, ఆడోత్ నగేష్‌లు నిర్మించిన సభా వేదికను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు నిర్మల జ్యోతి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య మృతి తీరని లోటు

భువనగిరిటౌన్ : సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ అయోధ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో అయోధ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఎండీ ఇమ్రాన్, ఏశాల అశోక్, చిగుర్ల లింగం వెంకటేష్, లక్ష్మయ్య లక్ష్మీపతి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

రామన్నపేట : పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చిట్యాల–భువనగిరిరోడ్డుపై రాస్తారోకోను నిర్వహించారు. కార్యక్రమంలో ఎడ్ల మహాలింగం, నవీన్, మాదం లింగస్వామి, మహిపాల్‌రెడ్డి, రజాక్, ఉపేందర్, దీపక్, ప్రవీన్, వైష్ణవి, రమాదేవి పాల్గొన్నారు.

బామండ్ల రాజుకు డాక్టరేట్

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల అధ్యాపకుడు బామండ్ల రాజు ఉస్మానియా విశ్వవిద్యాలయం అందజేసే డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. బుధవారం డాక్టరేట్ ఎంపిక పత్రాన్ని ఆయన అందుకున్నారు. అందుకున్నాడు. 'నీలా జంగయ్య కవిత్వం – సమగ్ర పరిశీలన' అనే అంశం పైన వెలుదండ నిత్యానందరావు గారి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ లభించింది. ఈ నెల 19న ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న 84వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ వర్మ , ఇస్రో చైర్మన్ డా. వి. నారాయణన్ చేతుల మీదుగా ఆయన డాక్టరేట్ అందుకోనున్నారు.

కొంగరి భాస్కర్‌కు నివాళి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ కొంగరి భాస్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొంగరి కృష్ణ, మాజీ సర్పంచులు బాలచంద్రంగౌడ్, కొండమడుగు మైసయ్య, గుండ్ల రమేష్, ఎల్లస్వామి, రాజు, రామేశ్వర్, రాజిరెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

మురుగుతో అవస్థలు

- యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా డ్రెయినేజీలు
- ఏళ్ల తరబడి ఇళ్ల మధ్య, ఖాళీ స్థలాల్లో నిలుస్తున్న మురుగు
- రోగాల బారిన పడుతున్న పట్టణ ప్రజలు

యాదగిరిగుట్ట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఏళ్ల తరబడి డ్రెయినేజీల నిర్మాణం లేక ఇళ్లలో వాడుకున్న మురుగు నీరు రోడ్లపైనే పారుతోంది. గుట్ట గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు కాలనీల్లో రాళ్లతో నిర్మించిన మురుగు కాల్వలు ప్రస్తుతం పూర్తిగా పూడుకుపోయాయి. దీంతో వివిధ కాలనీల్లోని ఇళ్లలో నిత్యం వాడుకునే మురుగునీరు రోడ్ల మీద ప్రవహిస్తూ చివరకు ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లోకి చేరి మురుగు కూపాలను తలపిస్తున్నాయి. డ్రెయినేజీలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని పలు కాలనీల వాసులు వాపోతున్నారు. ఫలితంగా వర్షాకాలంలో తాము రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలై రూ.వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపాలిటీలో ఇలా..

గుట్ట మున్సిపాలిటీలో 12 వార్డులు ఉన్నాయి. ఇక్కడ 5వేలకు పైగా నివాస గృహాలు 22వేలకు పైగా జనాభా నివాసిస్తోంది. వీరితో పాటు నిత్యం యాదగిరి క్షేత్రానికి వచ్చే భక్తులకు ప్రైవేట్ లాడ్జీల్లో బస చేస్తుంటారు. దీంతోపాటు హోటల్స్, దుకాణాలు సైతం వందల సంఖ్యలో ఉన్నాయి. వీటన్నింటి నుంచి మురుగు నీరు బయటకు వెళ్లిన క్రమంలో సరిగ్గా డ్రెయినేజీలు లేకపోవడంతో రోడ్లపైనే మురుగు నీరు పారుతూ దుర్గంధం వెదజల్లుతోంది.



పాతగుట్టకు వెళ్లే దారిలో డ్రెయినేజీ లేక ఇళ్ల మధ్య పారుతున్న మురుగు

ప్రణాళిక లేకుండా ఇళ్ల నిర్మాణం

పట్టణం రోజురోజుకు విస్తరిస్తుండడంతో కొత్తగా ఇళ్ల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయి. ఈ క్రమంలో డ్రెయినేజీలకు సరైన ప్రణాళిక లేకుండా కట్టడాలు చేపడుతున్నారు. మున్సిపల్ అధికారులు సైతం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో డ్రెయినేజీలు నిర్మాణం నామమాత్రంగా ఉంది. ఇళ్ల నిర్మాణం చేసే సమయంలోనే డ్రెయినేజీల కోసం స్థలం వదిలిపెడితే బాగుంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వీటిపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రశాంత్‌నగర్‌లో ధ్వంసమైన డ్రెయినేజీ



శ్రీరాంనగర్‌లో డ్రెయినేజీ లేక ఓపెన్ ప్లాట్లకు చేరుకున్న మురుగు

రోగాలు వస్తున్నాయి



ఇంటి ముందే మురుగు నీరు నిలుస్తుండడంతో దుర్వాసన వస్తోంది. పందులు, దోమలు విజృంభిస్తున్నాయి. దీంతో వ్యాధులు వస్తున్నాయి. ఇళ్లలో వాడిన మురుగు నీరు పారేందుకు సరైన కాల్వలు లేక ఖాళీ స్థలాల్లోనే నిలిచిపోతున్నాయి. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి మురుగు కాల్వలను నిర్మించాలి

– ఆకుల యాదగిరి, యాదగిరిపల్లి

కాలనీల్లో డ్రెయినేజీలు నిర్మించాలి



పట్టణంలోని ప్రశాంత్ నగర్‌లోని ఆయా ఇండ్ల మధ్యన డ్రెయినేజీలు సరిగ్గా లేవు. దీంతో మురుగు నీరంతా ఇళ్ల మధ్యలో నుంచి ప్రవహిస్తోంది. ప్రజలకు రోగాలు వస్తున్నాయి. గతంలో ఎన్నో సార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రత్యేకంగా నిధులు కేటాయించి డ్రెయినేజీలను నిర్మించి ప్రజల సమస్యలను పరిష్కరించాలి.

– శారాజీ రాజేష్, ప్రశాంత్‌నగర్

ముస్లింల రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా

భువనగిరి : కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేస్తున్న ధర్నా బీసీల రిజర్వేషన్ కోసం కాదని కేవలం అది ముస్లింల రిజర్వేషన్ కోసమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ విమర్శించారు. బుధవారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని.. ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. బీసీ బిల్లు పేరిట ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు గూడూరు నారాయణరెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, శ్యాం సుందర్‌రెడ్డి, శ్రీనివాస్, యాదగిరెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అశోక్

పింఛన్‌దారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఆలేరురూరల్ : ఎన్నికల సమయంలో పింఛన్‌దారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. ఆలేరులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 13న నిర్వహించనున్న పింఛన్‌దారుల మహాగర్జన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కందుల శంకర్, నర్సింహా, సందేల శ్రీనివాస్, చిలుక కిష్టయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు తిప్పారపు మల్లేష్, బండ జహంగీర్, సిద్దారెడ్డి, రమేష్, విజయ్, కరుణాకర్, లక్ష్మి, దీప్, నారాయణ యాదగిరి, బాలయ్య, రామకృష్ణ, పాండు, అఖిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిర్రు మహేందర్

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

మోత్కూరు : సీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు గౌడ్ కోరారు. బుధవారం మోత్కూరులో పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 18, 19 తేదీలలో మోత్కూరులో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శులు గుండు వెంకటనర్సు, వేముల భిక్షం, నాయకులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల్ల రమేష్ పాల్గొన్నారు.

వన మహోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- జెడ్పీ సీఈఓ శోభారాణి

మోత్కూరు : వన మహోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జెడ్పీ సీఈవో శోభారాణి అన్నారు. మోత్కూరు మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మండల పరిషత్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక అవసమయ్యే లబ్ధిదారులకు మహిళా సంఘాల నుంచి రుణాలు ఇప్పించాలన్నారు. పంచాయతీ ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో 500 మొక్కలు, మున్సిపాలిటీ పరిధిలో వార్డుకు 300 మొక్కల చొప్పున మొక్కలు నాటాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి పైళ్ల జనార్దన్‌రెడ్డి, సూపరింటెండెంట్ దయాకర్, జూనియర్ అసిస్టెంట్ జయమ్మ, ఏపీవో కరుణాకర్, పంచాయతీ కార్యదర్శులు స్వాతి, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : ఎంపీడీఓ కార్యాలయ రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ శోభారాణి

ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

అడ్డగూడూరు : ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగంవంతం చేయాలని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులతో వేర్వేరుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట మాట్లాడారు. ఆమె వెంట ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత, రవీందర్, ఉపాధ్యాయులు , సిబ్బంది తదితరులు ఉన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

బొమ్మలరామారం : తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శిల్పిని అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో బుధవారం బీబీనగర్ ఏయిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రసవం అనంతరం తల్లులు తీసుకోవాలసిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌హెచ్‌టీసీ ఇన్‌చార్జ్ డాక్టర్ గోవింద్‌రావు, మండల వైద్యాధికారి సుమలత, నియోనాటోలోజి హెచ్‌ఓడి తంగనాధన్, సీహెచ్‌వో మురళిధర్ రెడ్డి, ఆయూష్ డాక్టర్ భరత్, సూపర్‌వైజర్ జనార్దన్, అంగన్‌వాడీ టీచర్‌లు రమాదేవి, మంజుల, ఆశ వర్కర్‌లు గౌతమి, మాధవి, పలువురు మహిళలు పాల్గొన్నారు.


బీబీనగర్: మండలంలోని రాఘవాపురం, కొండమడుగు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసనం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు షాహేదాబేగం, రహీమున్నీసా, శోభారాణి, అమల, అనూష, పద్మ తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శిల్పిని

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సబ్‌సెంటర్ వైద్యుడు శివసాయి, సీహెచ్‌ఓ చంద్రకళ, ఏఎన్‌ఎంలు రజిత, ప్రశాంతి టీచర్లు జ్యోతి, అలివేలు, జ్ఞానేశ్వరి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న మండల వైద్యాధికారిణి శ్రీవాణి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండెపోటు వచ్చిన వ్యక్తులకు వెంటనే ప్రాణాపాయస్థితి నుంచి కాపాడటానికి అందించే ప్రథమ చికిత్స విధానాన్ని మండల వైద్యాధికారిణి శ్రీవాణి ప్రత్యక్షంగా చేసి చూపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు యోగా, ధ్యానం, వ్యాయామం, నడక అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, యోగ శిక్షకురాలు కొయ్యడ సంధ్య, ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, కొయ్యడ లింగస్వామి, రాజశేఖర్, బాలరత్నం, కొండమడుగు మల్లేశ్, సిరిమల్లె పరమేశ్, వనం వెంకటేశ్, బావండ్ల రాజు, విడెం విష్ణు, సీత జగదీశ్వర్, ఐలయ్య, చింతకింది కిరణ్, కేమ విష్ణు, చిల్వేరు బాలనర్సింహ, జింకల యాదగిరి, సీత కృష్ణ, గోశిక విష్ణు, బాలాజీ, సుర్కంటి బాల్‌రెడ్డి, ఆరోగ్యకార్యకర్త లక్ష్మణ్‌బాబు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతోనే అభివృద్ధి

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ జిల్లా కమిటీ సభ్యుడు పల్లపు దుర్గయ్య అన్నారు. బుధవారం సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంద్రపాలనగరంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శక్తికేంద్రం ఇన్‌చార్జ్ బోనగిరి వెంకటేశం, గోగికార్ నర్సోజీ, గర్దాసు నారాయణ, మధు, ఏరువ సాయికుమార్, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని లింగరాజుపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, రాగటి మత్స్యగిరి అంబోజు అంజయ్య, మజ్జిగ నరేష్, మెట్టు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను నిరోధించాలి

భువనగిరి : మానవ అక్రమ రవాణాను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏఎంవో జాని ఆఫ్గన్ అన్నారు. పట్టణంలోని వెన్నెల కళాశాలలో బుధవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవుల అక్రమ రవాణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు మానవ అక్రమ రవాణపై అవగాహన కలిగి ఉండి వాటి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. యుత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానస్పద వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం మానవ అక్రమ రవాణను ఎలా అరికట్టవచ్చనే దానిపై లఘు చిత్రం ప్రదర్శించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ షేక్ బీబీజాన్, ప్రజ్వల సంస్థ ప్రతినిధులు చేన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

భువనగిరి : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. భువనగిరి పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌జడల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, ఆజీమోద్దీన్, ఇస్మాయిల్, సతీష్, కృష్ణ పాల్గొన్నారు.

ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాలలో..

పట్టణంలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి రమేష్, అధ్యాపకులు జగన్నాథ్, కిష్టయ్య,సుధా, కనక బాలరాజు, రేగు సిద్ధిరాములు,ఉడుత రామకృష్ణ, పాండు రంగం పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలోని స్వర్ణకారుల వీధిలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి, ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి గిరిదారచారి,నాయకులు మహేష్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో కొత్తపల్లి జయశంకర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో వివిధ కార్యాలయాల్లో, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆలేరురూరల్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ సంత్యాంజనేప్రసాద్, ఎంపీఓ అనురాధ, నాయకులు పుట్ట మలేషం, పోరెడ్డి శ్రీనివాస్, బేతిరాములు, జల్లి నర్సింహులు, మొరిగాడి ఇందిరా, జింకల రామకృష్ణ, కుతాటి అంజన్‌కుమార్, జింకల భరత్, ఎండీ.ఫయాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వలిగొండ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జలందర్ రెడ్డి, నిరంజన్, కేధారీశ్వర్, పరుశురాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎ. రాములు, ఎంపీఓ రవూఫ్‌అలీ, ఏపీఓ వెంకన్న, సీనియర్ అసిస్టెంట్ కమలాకర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, ఏపీవో శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, ఏపీవో శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె. రాములు నాయక్, సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ప్రజా భారతి సంస్థ అధ్యక్షుడు బోల్ల హన్మంతులు, అన్నెపు వెంకట్, మెండె వెంకటేశ్వరరావు, చాపల అంజయ్య, ఉప్పలయ్య, గొలుసుల యాదగిరి, చిలుకరాజు శ్రీను, నోముల రమేష్, శివార్ల శ్రీనివాస్, అంబటి సోమయ్య, నాగేశ్వర్, అరవింద రాయుడు, రామ్‌ప్రసాద్, జయశ్రీ, వారాల యాదగిరి, ఉప్పలయ్య, వెంకన్న, మనోహర్, యాకయ్య, అశోక్, పద్మ, బాబుచారి, రఫీ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డప్పు మల్లయ్య, ఎంపీఓ సలీమ్, సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు



మోటకొండూర్ : మాట్లాడుతున్న విజయ్

మోటకొండూర్ : నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని పీహెచ్‌సీ వైద్యుడు విజయ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ ఆఫీస్ సూపరింటెండెంట్ యశోద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, హెచ్‌ఈఓ నరసింహ, అంజుమ్, ఫార్మసిస్ట్ జగదీష్, ధనమ్మ పాల్గొన్నారు.

వలిగొండ : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జలందర్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్, వైద్యాధికారులు జ్యోతి, ప్రసిద్ధ , వేణుమాధవి, ఖాజాఖురేషీ పాల్గొన్నారు.

బ్లాక్ స్పాట్స్ గుర్తింపు

యాదగిరిగుట్ట రూరల్: హైదరాబాద్–వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ ఝలగొండ కృష్ణ, రాచకొండ కమిషనరేట్ ఈ చలాన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ ఆధ్వర్యంలో బుధవారం బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించారు. మండలంలోని వంగపల్లి గ్రామ పరిధి నుంచి ఆలేరు పరిధిలోని కాకతీయ కళాతోరణం వరకు బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, అక్కడ తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలను ఏర్పాటు చేయాల్సిన బుల్లర్స్‌ను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో రాచకొండ ట్రాఫిక్ సేఫ్టీ వింగ్ సిబ్బంది రాకేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుర్చీల బహూకరణ

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి మహ్మద్ నిజాముద్దీన్ బుధవారం ఆ పాఠశాలకు రూ.10 వేల విలువ గల కుర్చీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు గిరివర్దన్, వెంకట్‌రామ్‌రెడ్డి, సుధారాణి తదితరులున్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి నుంచి కనుముకులకు వెళ్లే మార్గంలో డ్రెయినేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి అన్నారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో భీమనపల్లి శివారులో డ్రెయినేజీతో నీటితో వర్షపునీరు కలిసి రోడ్డుపై పారుతున్న ప్రదేశాన్ని సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, గూని మల్లేశ్ ,జంగారెడ్డి, భూపాల్, జనార్ధన్‌రెడ్డి, నర్సిరెడ్డి, పాండురంగారెడ్డి, హర్షవర్ధన్, రజనీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

యూట్యూబ్ జర్నలిస్టుపై కేసు నమోదు

భువనగిరి : యూట్యూబ్ జర్నలిస్టుపై కేసు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నాగిరెడ్డిపల్లి లో గల రమణేశ్వరంలో సిద్ధగురు రమణానంద మహర్షిపై ఓ యూట్యూబ్ ఛానెల్‌లో జరిగిన ఇంటర్వ్యూలో అనుచిత వ్యాఖ్యలు పోస్టు లు చేసిన బెల్లంపల్లికి చెందిన జర్నలిస్టు దాసిరి విజ్ఞాన్‌పై నిర్వహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. విజ్ఞాన్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు రూరల్ సీఐ చంద్రబాబు తెలిపా రు.

సంక్షిప్త సమాచారం

నిధులు మంజూరు చేయాలి

సంస్థాన్ నారాయణపురం: సాగు జలాల సాధనకు మండల కేంద్రంలో సీపీఎం , రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో బుధవారం స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప లువురు నాయకులు మాట్లాడుతూ సాగు జలాలు ప్రాజెక్టులకు నిధులు మంజురు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తుమ్మల నర్సిరెడ్డి, శ్రీనివాసాచారీ, దోడ యాదవరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దొంతగోని పెద్దులు, రాములు, నర్సింహ, గాలయ్య, వెంకటేశం, శంకరయ్యపాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట చౌరస్తాలో అక్రమంగా నిర్మించిన మడిగెలను తొలగించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గుంటి ఆనందం, గుంటి అచ్చయ్య, నల్ల నాగయ్య, బద్రయ్య, సోమయ్య, భిక్షపతి, యాదగిరి, వల్లాల నర్సింహ ఉన్నారు.

అక్రమ నిర్మాణాల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో అనుమతులకు మించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను బుధవారం ఎంపీడీఓ జె. రాములు నాయక్ పరిశీలించారు. అనుమతికి మించి నిర్మాణం చేపట్టి నిర్మాణాలను సీజ్ చేశారు. ఆయన వెంట సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ పద్మావతి ఉన్నారు.

అధికారులే సంక్షేమ పథకాలు అందజేయాలని వినతి

యాదగిరిగుట్ట రూరల్: ప్రభుత్వాధికారులే సంక్షేమ పథకాలు అందజేయాలని కాంగ్రెస్ నాయకులతో పథకాలను పంపిణీ చేయించొద్దని కోరుతూ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ నవీన్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, గుండ్లపల్లి వెంకటేష్, మిట్ట వెంకటయ్య, గ్యాదపాక నాగరాజు, కసావు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బోనాల మహోత్సవం



ఆత్మకూరు(ఎం): మండలంలోని రాఘవాపురంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం బోనాల వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.